


హైదరాబాద్ వార్త

# యువజన సంఘాలపై నేతల ఫోకస్

**బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాలతో ప్రత్యేక సమావేశాలు**

**వారిని ఆకట్టుకునేందుకు పలు రకాల హామీలు**

**ఎన్నికలు పూర్తయ్యేవరకు తమతో ఉండాలని ఒప్పందాలు**



హైదరాబాద్, నవంబర్ 7,ప్రభాతవార్త: అభ్యర్థుల గెలుపోటములపై సంఘాలు ప్రభావం చూపన్నాయి. అందుకే అన్ని ప్రధాన పార్టీలు యువజన, విద్యార్థి, మహిళా సంఘాలపై దృష్టిపెట్టాయి. వారిని అకట్టుకోవడానికి రకరకాల ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఖైరతాబాద్, సనత్‌నగర్, రాజేంద్ర నగర్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, కుత్బులా పూర్, ఎల్బీనగర్ తదితర నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల కాలనీలు..మరికొన్ని చోట్ల బస్తీల జనాభా ఎక్కువ. కాలనీల్లో సంక్షేమసంఘాలు, బస్తీల్లో మహిళా, యువజన సంఘాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. వీరిలోచోటా మోటా నేతలు అయా వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు.కొన్ని సంఘాలు స్వతం త్రంగా వ్యవహారిస్తుంటాయి. అయా వర్గాలను ఆకట్టుకుని ఓట్ల పం డుగ పండించుకునేం దుకు రాజకీయ నాయకులు ఎత్తులు వేస్తున్నారు.

గ్రేటర్ పరిధిలో 45వేల స్వయం సహాయక బృందాల్లో 4.5లక్షలమంది మహిళలు ఉన్నారు. ప్రతిరాజకీయ పార్టీలోనూ వారిదే కీలకపాత్ర. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. అన్నిపార్టీలు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సాధారణంగా నగరంలో ప్రచార సభలకు, రోడ్‌షోలకు జనం విరగబడి వచ్చే పరిస్థితి తక్కువ. ఉద్యోగాలు, కూలీనాలి పనిపనులు చేసుకునే కుటుంబాలే ఎక్కువ. ఒక్కరోజు పనిలోకి వెళ్లక పోయినా కూలిపోయినట్లే. రాజకీయ నాయకుల వెంట తిరిగితే ఏం వస్తుందనే భావనతో చాలామంది దూరంగా ఉంటారు. దాదాపు పార్టీలన్నీ జనసమీకరణ చేస్తుంటాయి. ఈనేపథ్యంలో ఎక్కువ శాతం సంఘాలపై దృష్టి పెడుతుంటాయి. ఆయా సంఘాల ముఖ్యులను నేతలు ఒప్పించి సభలకు ఆహ్వానిస్తుంటారు. సభ్యులకు కూలి డబ్బు చెల్లించి ప్రచారంలో పాల్గొనేలా చేస్తుంటారు. పనిలోకి వెళ్లినా అదే కూలి వస్తుందనే ఉద్దేశ్యంతో చాలామంది మహిళలు ప్రచారానికి సై అంటున్నారు. యువజన సంఘాలదీ అదేదారి. కొన్ని సంఘాలు అభిమానం ఉన్న పార్టీలవైపు అడుగులు వేస్తున్నారు. మరికొందరు అన్నిపార్టీల ప్రచారాల్లో పాల్గొంటున్నారు.

**జనం వస్తే.. ఓట్లు వచ్చినట్లు కాదు**

ఒకపార్టీ అభ్యర్థి ప్రచారానికి భారీగా జనం తరలివస్తుంటారు. మరోపార్టీ అభ్యర్థి సభ వెలవెలబోతుంటుంది. జనం భారీగా వచ్చినంత మాత్రాన అందరూ ఓటేసినట్లు కాదని విశ్లేషకులు వెలవెలబోతుంటుంది. జనం భారీగా వచ్చినంత మాత్రాన అందరూ ఓట్లేసినట్లు కాదని విశ్లేషకులు చెబుతున్నారు. తమ ప్రభుత్వం వస్తే.. ఫించన్లు వస్తాయి. ..ఇళ్లు ఇస్తామని మభ్యపెట్టికొందరు జనసమీకరణ చేస్తుంటే ..మరికొందరు అభ్యర్థులు జనం తరలింపునకు భారీ ఎత్తున ఖర్చు చేస్తున్నాయి. తాము ఒకరోజు పనికి వెళితే ..ఎంత కూలి వస్తుందో..అంతిస్తే చాలాని భావిస్తున్నారు. ఆడబ్బు ఎవరు ఇచ్చినా వారి తరపున ప్రచారానికి వదిలి వెళుతున్నారు. రెండోరోజు వేరే పార్టీ వారు వస్తే ..వారి వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు. యువకులు బైక్‌ర్యాలీలో పాల్గొంటే..రూ.300-500లతోపాటు పెట్రోల్ ఖర్చులు సంబంధిత అభ్యర్థి బరించేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నారు.


# జోష్ నింపిన 'బిసి ఆత్మగౌరవ సభ'



సభలో ప్రసంగిస్తున్న మోడీ

## మోడీ.. మోడీ నినాదాలు.. కాషాయ శ్రేణుల సందడి

కాషాయ శ్రేణుల జయజయ మోడీ ధ్వానులతో ఎల్బీస్టేడియం హోరెత్తింది. మోడీ! మోడీ! నినాదాలు ఒకవైపు..కాషాయ జెండాల రెపరెపలు ఇంకోవైపు ఆ..పరిసరాలను ప్రతిధ్వనింపజేశాయి. మంగళవారం ఎల్బీస్టేడియంలో 'బిసి ఆత్మగౌరవ సభ'లో ప్రధాని మోడీ పాల్గొనడం వల్ల బిజెపి శ్రేణుల్లో ఉత్సహానికి హద్దులేకుండా పోయింది. సభకు వచ్చిన జనప్రవాహంతో అంతా కాషాయమయం అయ్యింది. సభాస్థలికి బిజెపి శ్రేణులు పెద్దఎత్తున చేరుకున్నారు. మోడీ వేదిక మీదకు వచ్చిన సందర్భంలో ఆయన పేరును పలుకుతూ సభా ప్రాంగణాన్ని దద్దరిల్లేలా చేశారు. మోడీ ప్రసంగంలో చేసిన చురకలకు బిజెపి శ్రేణుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కెసిఆర్‌పైన వాడిన భాషకు, చేసిన వ్యాఖ్యలకు 'సాలు దొర, ఇక సెలవు దొర" అనే నినాదాలు ఇస్తూ ఇతరుల్లో జోష్ నింపారు.



సభలో శంఖం ఊదుతున్న ఓ వృద్ధుడు

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త : సభ కోసం బిజెపి చేసిన ఏర్పాట్లు, తరలివచ్చిన జనంతో ఎన్నికలకు తాము సిద్ధం అని అధికార పార్టీకి సంకేతాలు పంపినట్లు కనిపించింది. ఇటీవల కాలంలో బిజెపి శ్రేణులను కదిలించిన షభ అంటే దాదాపు ఇదే అని చెప్పాలి.ఈ క్రమంలో ఎల్బీస్టేడియం ఎంట్రీ గేట్‌ల వద్ద జనాలు పెరగడంతో రద్దీ ఏర్పడింది. పాస్‌లు చెక్ చేసి తర్వాతే సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి పంపించారు. రేష్ట్ర నలుమూలల నుంచి బిజెపి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చారు.దూరప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు, రైళ్లలో సిటీకి చేరుకున్నారు. కొందరు బైక్‌లపై భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి వచ్చారు. నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపల్ డివిజన్ల,గ్రామాల నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో కార్యకర్తలు సభాస్థలికి తరలివచ్చారు.

### ఎల్‌బి స్టేడియంలో పవన్‌కల్యాణ్ నినాదాలు

సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: బిజెపి ఎల్‌బి స్టేడియంలో మంగవారం సాయంత్రం నిర్వహించిన 'బిసిల ఆత్మగౌరవ సభ'కు వేలాది మంది బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు. హైదరాబాద్ నగరం నుంచే కాకుండా శివారు జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు, బస్‌లు, కార్లు, మోటారు సైకిళ్లపై గుంపులు, గుంపులుగా, ర్యాలీలుగా తరలివచ్చారు. బిజెపి కార్యకర్తలు జై శ్రీరాం, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే బిజెపి మిత్రపక్షమైన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జై పవన్‌కళ్యాణ్, జైజై పవన్‌కళ్యాణ్, జై జనసేన పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. మధ్యాహ్నం నుంచే కార్యకర్తలు, నాయకులు ఎల్‌బి స్టేడియంకు తరలిరా వడం జరిగింది. సాయంత్రానికి కల్లా ఎల్‌బి స్టేడియం నాయకులు, కార్యకర్తలతో కిటకిటాలాడింది. ఎల్‌బి స్టేడి యం, బషీర్‌బాగ్ పరిసర ప్రాంతాలు కాషాయి జెండాలు, జనసేన పార్టీ జెండాలు ధగ, ధగ మెరిశాయి. ఎటు వైపు చూసినా పార్టీల జెండాలను రేపరేపలాడాయి. మోదీ, పవన్ కళ్యాణ్ పేర్లు మారుమ్రోగాయి.

# అభ్యర్థుల్లో గెలుపుపై అందరిది ఒకే మాట!

**గెలుచేది ఎవరు? ● ఉప్పల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మధ్య పోటాపోటీ**

ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నాలుగో సారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య పోటాపోటీ నెలకొంది. గతంలో మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఉప్పల్‌ను మొదటి సారిగా 2009లో కొత్త నియోజకవర్గంగా ఏర్పడింది. ఉప్పల్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా 2009లో ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ నుంచి బండారి రాజిరెడ్డి గెలిచి మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. అనంతరం 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పోటీ చేసి గెలిచారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి బేతి సుభాష్‌రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆయన ప్రత్యర్థి మహాకూటమి నుంచి పోటీ చేసిన తూళ్ల వీరేందర్‌గౌడ్ ఓడిపోయారు. 2019లో ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 4,21,663 ఉండగా ఇందులో పురుషులు 2,28,635, మహిళలు 1,93,029 ఉన్నారు. ఈ సారి ఉప్పల్ నియోజక వర్గంలో అధికారులు ప్రకటించిన జాబితా ప్రకారం మొత్తం 510187 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 265493 పురుషులు, 244657 మంది మహిళలు, 37 మంది ఇతరులు ఉన్నారు. రాజకీయంగా ఎంతో చైతన్యం ఉన్న ఉప్పల్ నియోజక ర్గంలో తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల తోపాటు, ఉత్తారాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం మినీ ఇండియాగా నేతలు అభివర్ణిస్తారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఖరారు కావడంతో ముగ్గురు అభ్యర్థులు ప్రచార రంగంలోకి దిగారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని తప్పించి పార్టీ అధిష్టానం మరో నేత బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయించింది. గతంలో తన అన్న బండారి రాజిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సౌమ్యుడిగా పేరున్న కుటుంబం నుంచి వచ్చిన నేపథ్యం ఉన్న బండారి లక్ష్మారెడ్డి ఇప్పటికే ఒక విడత ఇంటింటి ప్రచారం చేపట్టారు.



బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటి సారిగా ఉప్పల్ స్థానికుడైన మాజీ కార్పొరేటర్ మంద ముల్ల పరమేశ్వర్‌రెడ్డి టిక్కెట్ దక్కించుకున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు, ఇతర అంశాలను తీసుకుని ప్రచారంలోకి దిగారు. బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ టిక్కెట్ దక్కించుకు న్నారు. ఉప్పల్‌లో గతంలో తాను చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని, తాను తిరిగి గెలుస్తానని ఎన్వీఎస్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ఉప్పల్ నియోజవర్గంలో వన్‌టైం సెంటిమెంట్..** ఉప్పల్ నియోజకవర్గంలో వన్‌టైం ఎమ్మెల్యే సెంటిమెంట్ ఉంది. నియోజకవర్గంలో ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే తిరిగి మరోసారి గెలువలేదు. పోటీ చేసిన ప్రతిసారి కొత్తవారిని గెలిపించడం ఇక్కడ అనవాయితీ అయింది. మొదటిసారి కాంగ్రెస్, రెండోసారి బిజెపి, మూడోసారి టిఆర్ఎస్ విజయం సాధించాయి. అయితే నాలుగో సారి జరుగుతున్న ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు కొత్త వారు కావడం గమన్హారం. బిజెపి నుంచి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

**కీలకంగా మారనున్న సెటిలర్ల ఓట్లు..** ఉప్పల్ నియోజకవర్గంలో సెటిలర్ల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉప్పల్ నియోజక వర్గం పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చర్లపల్లి, కాప్రా, మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సెటిలరు అధికంగా ఉన్నారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉండే ఉప్పల్ లో చిలుకానగర్, రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్, నాచారం, ఇసిఐఎల్, ఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో సెటిలర్లు అధికంగా ఉన్నారు. వీరితో పాటు కొత్తగా ఏర్పాటు అయిన కాలనీలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు అధికంగా ఉన్నారు. స్థానికంగా ఉండే ఓట్లు 40 శాతం ఉండగా, సెటిలర్ల ఓట్లు 60 శాతం ఉంటున్నాయి. వీరిలో తెలంగాణతోపాటు, సీమాంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నారు. అయితే అభ్యర్థులపై సెటిలర్లు ఓట్లు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ధనవంతులు అధికంగా నివసించే హబ్సిగూడ వంటి ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అక్కడి ప్రజలు అసక్తి చూపడం లేదు. గత ఎన్నికల్లో ఓటింగ్‌శాతం తగ్గిపోవడమే దీనికి కారణం. నిరుపేదలు అధికంగా నివసించే చిలుకానగర్, పాత ఉప్పల్, వెంకట్‌రెడ్డినగర్, ఒయు బస్తీలు, కాప్రా, మల్లాపూర్, నాచారంలో పోలింగ్ శాతం 48 శాతం కంటే అధికంగా నమోదు అయ్యింది.

## కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

**కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల

కంటోన్మెంట్,నవంబర్ 7 ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో పొందుపర్చిన 6 గ్యారంటీలను తప్పని సరిగా అమలు చేస్తామని ఏఐసిసి అధికార ప్రతినిధి క్షమ అహ్మద్, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీ.వి.వెన్నెల తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు కంటోన్మెంట్ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంపై బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో తమను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి క్షమ మహ్మద్, కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పరిశీలకులు మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, గంధం శ్రీనివాస్,శ్యామ్ సనత్ రాజు, వినోద్‌లు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లిలో మైనార్టీల సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయికిరణ్ యాదవ్

అడ్డగుట్ట, నవంబర్ 7 ప్రభాతవార్త: అన్నివర్గాలు, అన్ని మతాలకు చెందిన వారి సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను బారీ మెజార్టీలతో గెలిపించేందుకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని రాష్ట్ర మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో తన నివాసంలో ముస్లిం,క్రిస్టియన్, ఎసిక్కు మైనార్టీలతో సమావేశమై బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే సనత్ నగర్ నియోజకవర్గం కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. మసీద్‌లు, ఖబ్రస్తాన్, హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటికల అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోలేని ఇతరపార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టపడే వారినే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌తో పాటు వివిధ మతాలకు చెందిన ఫాస్టర్లు, ఫాదర్లు, మత పెద్దలు పాల్గొని మంత్రి తలసాని బారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆశీర్వదించారు.

## అంబర్‌పేటలో బిజెపి పతనానికి నాంది పలికారు: కాలేరు వెంకటేష్



గోల్నాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త : ఎన్నో అభియోగాలు మోపబడి మూడున్నర సంవత్సరాలు జైల్లో ఉండి వచ్చిన వ్యక్తికి అంబర్‌పేట బిజెపి టికెట్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ఇచ్చారో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అంబర్‌పేట బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. ప్రాసిక్యూషన్ వాళ్లు ఎన్నో అభియోగాలు మోపారు అని అటువంటి వ్యక్తికి కిషన్‌రెడ్డి టికెట్ ఇచ్చి అంబర్‌పేటలో బిజెపి పతనానికి నాంది పలికారని చెప్పారు. రేపు పొద్దున్నే ఆ వ్యక్తితో ఏమి తిరుగుతారో ఒకసారి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి ప్రతినిధులు ఆలోచించుకోవాలని సూచించారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని జైస్వాల్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో వివరించి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జైస్వాల్ గార్డెల్లో ప్రతి ఒక్కరు బ్రహ్మారథం పడుతున్నారని, తనను ఆహ్వానించి హారతులు పడుతున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని అంతా ముక్తకంఠంతో చెప్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి రోజు వందల మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మాకు పోటీ ఎవరున్నారు అన్నది మేము ఆలోచించడం లేదని, మాకు దరిదాపుల్లో ఎవరు లేరని స్పష్టం చేశారు.సంక్షేమ పథకాల్లో వడ్డించిన విస్తరిలా ఉన్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఇటీవల అన్ని సర్వేలలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తేలిందన్నారు.

## నగరంలో వర్షం.. రోడ్లపై ట్రాఫిక్ జాం

హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త: మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నట్టుండి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సాయంత్రం వరకు కూల్‌గా ఉండగా ..మేఘాలు ఒక్కసారిగా కమ్ముకుపోయాయి. దీంతో సిటీలోని పలుచోట్ల చిరుజల్లులతో పాటు వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి ,పంజాగుట్ట, యూసఫ్‌గూడ ,మాదాపూర్,చందానగర్, మియాపూర్, కుత్బుల్లాపూర్, సూరారం, సుచిత్ర, కొంపల్లి, చింతల్, షాపూర్ ఏరియాల్లో వర్షం పడింది. ఉన్నట్టుండి వర్షం నగరంలోని పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆఫీసుల నుంచి ఇండ్లకు వెళ్లేటైం కావడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇండ్లకు చేరుకోవడానికి గంటలకొద్దీ సమయం పట్టింది.

### అంతర్జాతీయ చెస్‌బాక్సింగ్ గోల్డ్‌మెడల్ సాధించిన ప్రతిభ తక్కడపల్లి



హైదరాబాద్, నవంబర్ 7 ,ప్రభాతవార్త: గత నెల 28 నుంచి ఈనెల 3వ తేదీ వరకు ఇటలీలో జరిగిన అంతర్జాతీయ చెస్‌బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు ప్రతిభ తక్కడపల్లి తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం తరపున తొమ్మిదిమంది పాల్గొంటే తెలంగాణ నుంచి ఏకైన క్రీడాకారిణిగా తాను వెళ్ళానని తెలిపారు. కామారెడ్డి జిల్లాకు చెందిన తాను పటియాలలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్ బాక్సింగ్ నేర్చుకున్నా ని, ప్రస్తుతం మహిళాబాక్సింగ్ కోచ్‌గా పనిచేస్తున్నా నన్నారు. ఇప్పటికే కిక్‌బాక్సింగ్, థాయ్‌బాక్సింగ్, మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ వరుసగా బంగారు పథకాలు సాధించానన్నారు. తనకు శ్రీవెంకటేశ్వర కళాశాల చైర్మన్, దివంగత ప్రధాని పి.వి నర్సింహ్మారావు మనుమరాలు అజితా సురభీ సహకరం అందించారన్నారు.

## పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరిక



బోరబండ సైట్ 2లో జరిగిన ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, నవంబర్ 7, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువకులు బిఆర్ఎస్ పార్టీలలో చేరుతున్నారని మంత్రి తలసాని శ్రీనువాస యాదవ్ అన్నారు. మంగళవారం బోరబండ ఎన్‌ఆర్‌ఆర్‌పురం సైట్ 2, 3,4,5 కాలనీలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్‌కు మద్దతుగా జరిగిన ర్యాలీలో నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.సైట్ 2నుంచి ప్రారంభమయిన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అడుగడుగున ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కష్టపడ్డారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, కోఆర్డినేటర్ విజయ్ సింహా, సిరాజ్, విజయ్, కబీర్, సురేందర్ యాదవ్, శివ కుమార్ గుప్త, షరీఫ్, రవినాయుడు, రాము, ఏడి మధు, గౌస్, సయ్యద్ మొఖరం, సునీల్, కవిత, సరళ, పాల్గొన్నారు.



గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర్యరాజన్ కలిసి యజ్ఞపూజలకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న మాధవిలత తదితరులు

## గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా నందకిషోర్‌వ్యాస్



బిఆర్ఎస్ అభ్యర్దిగా మంత్రి కెటిఆర్ చేతులమీదుగా బి.ఫాం అందుకుంటున్న నందకిషోర్‌వ్యాస్

గోషామహల్, నవంబర్ 7 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధిగా ఎట్ట కేలకు ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్ బిఆర్ఎస్ కార్యానిర్వాహక కమిటి అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు.ఈ మేరకు తెలంగాణ భవన్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్దిగా నందకిషోర్‌వ్యాస్ బిలాల్ తన కుమార్తె పూజా వ్యాస్‌తో కలిసి బి.ఫాం అందుకున్నారు. ఈసందర్భంగా బిలాల్ మాట్లాడుతూ అన్ని వర్గాలప్రజలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులతో కార్యకర్తలుతో అందరి ఆశ్వీరవచనాలతో విజయం సాధించి కెసిఆర్, కెటిఆర్‌కు బహుమతిగా ఇస్తానన్నారు. నందకిషోర్‌వ్యాస్ బిఆర్ఎస్ అభ్యర్దిగా ప్రకటించడంతో గోషామహల్‌లోని పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.

## ఖైరతాబాద్‌లో ప్రచారంలో దూసుకపోతున్న అభ్యర్థులు

ఖైరతాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: బస్తీల, కాలనీలు, ప్రాంతాలలో దూసుకుపోతున్న ముగ్గురు అభ్యర్థులు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి వంటివి నువ్వా..నేనా అంటూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో త్రిముఖంగా దూసుకుపోతున్నాయి. టిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి అయిన దానం నాగేందర్, కాంగ్రెస్ తరపున పిజెఆర్ కూతురు పి.విజయారెడ్డి, బిజెపి నుంచి చింతల రాంచంద్రారెడ్డిలు బరిలో ఉంటూ స్థానికంగా ప్రజలను వారి వారి అనుభవాలతో ఆకట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం, టిఆర్ఎస్ అభ్యర్థి అయిన దానం నాగేందర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్లనే సునాయాసంగా బయటపడుతానని అందరి మద్దతూ తనకే ఉంటుందని చెబుతున్నాడు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి అన్ని రంగాలలో పిజెఆర్ కూతురిగా అందరిలో మమేకం ఉండడంతో పాటు, తమ పార్టీ అధినేత సోనియా గాంధీ ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాల వల్లనే విజయం సాధిస్తానని విజయారెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి గ్యారంటీల కరపత్రాలను పంచుతూ ఇతర పార్టీల నుంచి కార్యకర్తలను, అభిమానులను చేర్చుకుంటున్నామని వారు స్వచ్ఛందంగా తమ పార్టీలోకి వస్తున్నారని చెబుతున్నారు. మరోవైపున బిజెపి అభ్యర్థి చింతల రాంచంద్రారెడ్డి సైతం పార్టీ అధినేతల ప్రత్యేక చొరవ చేసిన అభివృద్ధి, అన్ని రంగాలలో వర్గాలలో గత అనుభవాలే గట్టెక్కిస్తాయంటున్నారు. ఈ విధంగా ఎవరికి వారు తామంటే తాము గెలుస్తామని స్థానికంగా ప్రజలకు శతవిధాలుగా నమ్మబలికిస్తున్నారు. ప్రజలు మాత్రం ఎవ్వరికి పట్టంకడతారనేది కాలం నిర్ణయిస్తుంది

## మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



బేగంపేట నవంబరు 7,ప్రభాతవార్త : మరోసారి తనను సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ,మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.కే సీ ఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు.అద్భుతాలు జరిగాయన్నారు.తిరిగి మరో సారి ఆదరిస్తే కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవగానే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తామని,ఫించన్ ను పెంచుతామని,గ్యాస్ సిలెండర్‌ను రూ 400లు,సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నిరుద్యోగ యువతులకు రూ 3వేల భృతి వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకు రానున్నట్లు ఆయన వివరించారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో ఉత్తర భారతీయులు,సిక్కులు, ముస్లీంలు,క్రిస్టియన్లతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు బీఆర్ఎస్ పై భరోసాతో ఉన్నారని తెలిపారు.నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని,ఎన్నికల అనంతరం మిగిలిన అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు.ఈ నెల 9వ తేదీన తాను నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.ఉదయం గం 10లకు సికింద్రాబాద్ జబ్బార్ కాంప్లెక్సు నుంచి పాదయాత్రగా బన్సీలాల్‌పేట కమాన్,సిటీలైట్ హెటల్,దర్గా,ప్యాట్నీ సెంటర్,హరిహరా కళాభవన్ మీదుగా కాలి నడకన వెళ్లి రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీని గెలిపిద్దాం

**కార్పొరేటర్ రోజాదేవి**



ప్రచారంలో పాల్గొన్న కార్పోరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 7, ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీని గెలిపించాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్‌లోని మాధవరం నగర్, ఏ.బి బ్లాకులు, ఆల్విన్‌కాలనీ ఫేస్1, కమల ప్రసన్న నగర్‌లో ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బొట్టు పెట్టి, పాంప్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ మరోసారి కెసిఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీని ఆశీర్వదిస్తే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంజీవరెడ్డి, జి.భాస్కర్‌రావు, ఎన్.చంద్రకాంత్‌రావు పాల్గొన్నారు.

## మళ్లీ గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం**



బేగంపేటలో ఎమ్మెల్యే మాధవరంకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

బేగంపేట నవంబరు 7,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు పాలించినా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బేగంపేట డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులు పట్టి ఆయనకు ఘన స్వాగతం పలికారు.వీధులన్నీ గులాబీ మయంగా మారగా ఆయన పాదయాత్ర నిర్వహించే ప్రాంతాల్లో గులాబీ పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బేగంపేట లో 60ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని పనిని 9సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి,డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్.బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి,నరేష్, శ్రీనివాసరెడ్డి,సి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## అవినీతిమయమైన బిఆర్ఎస్‌ను ఓడిస్తాం

**సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కోట నీలిమ**



ప్రచారంలో పాల్గొన్న కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 7, ప్రభాతవార్త : తెలంగాణ సెంటిమెంట్‌తో తలసాని పదేళ్ళ అధికారం ఇస్తే నియోజకవర్గంలో అవినీతిపరమైన పాలన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట నీలిమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా మద్దతు కూడగడతామని అవినీతిమయమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని స్పష్టం చేశారు. అమీర్‌పేట్ డివిజన్‌లోని బల్కంపేట, బిజెఆర్ కాలనీ, రేణుక నగర్ ప్రాంతాలలో డాక్టర్ నీలిమ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని సందర్శించి కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నీలిమాకు స్థానిక ప్రజలు సమస్యలను వివరించారు. వాటిపై నీలిమా మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన అందిరికి అన్ని పథకాలు అందేలా చేసుకుంటానని, సమస్యలను పరిష్క రిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన బేగంపేట డివిజన్ బిజెపి నేతలు

బేగంపేట అక్టోబరు 7,ప్రభాతవార్త : నగరంలోని ఎల్బీస్టేడియంలో ప్రధాని మోదీ సభకు బేగంపేట డివిజన్ నుంచి నెమలి ఆనంద్(నందూ) ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాయి.సభకు తరలి వెళ్లిన వారిలో సీ.విజయ్ కుమార్,మిథున్,మైసూర్ మధు,శ్రవణ్,మహేష్, ఆనంద్, సిద్ధూ,మహిళా కార్యకర్తలు పావని,అనిత, జ్యోతి,మౌనిక,దివ్య భారీ సంఖ్యలో కార్యకర్తలు వెళ్లారు.

## కెటిఆర్ చేతుల మీదుగా నాంపల్లి నియోజకవర్గం

### బిఆర్ఎస్ అభ్యర్థిగా బిఫాం అందుకుంటున్న ఆనంద్‌కుమార్‌గౌడ్



అఫ్జల్‌గంజ్, నవంబర్ 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరుగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎట్టకేలకు మంగళవారం తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి కార్యానిర్వాహరక కమిటి అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా బి.ఫాంను సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్ అందుకున్నారు. దాదాపు నెలరోజు లుగా ఉత్కంఠక నెల కొన్నగా ఎట్టకేలకు కెటిఆర్ చేతులమీదుగా సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ తన కుమార్తె వెంట తీసుకువెళ్లి బి.ఫాం అందుకున్నారు.2018 సంవత్సరంలో టిఆర్ఎస్‌గా అభ్యర్థిగా నాంపల్లి నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు.

## ప్రశ్నించే గొంతులను పాలకులు టార్గెట్ చేస్తున్నారు

సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: దేశ ప్రగతికి తొలిమెట్టు ప్రశ్నేనని నేటి పాలకులు ప్రశ్నించే గొంతులను టార్గెట్ చేస్తున్నారని ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. ప్రశ్నలేనిదే సమాజం అభివృద్ధి సాధ్యం కాదని, సమాజాభివృద్ధికి ప్రశ్న చాలా ముఖ్యమన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్, భారత్ జ్ఞాన విజ్ఞాన సమితి సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథంపై జాతీయ ప్రచారాన్ని ప్రారంభించి ఆయన ప్రసంగించారు. దేశంలో తన పని ద్వారా నోబెల్ బహుమతి గెలుచుకున్న ఏకైక భారతీయుడు సి.వి. రామన్, ఫిజిక్స్, క్రెమిస్ట్రీలో నోబెల్ బహుమతి గెలుచుకున్న శాస్త్రవేత్త మేరీ క్యూరీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ సంస్థలు శాస్త్ర ప్రచారాన్ని ప్రారంభించాయి. నేటి నుంచి వచ్చే ఫిబ్రవరి 28వ తేదీ వరకు జాతీయ స్థాయి ప్రచార కార్యక్రమం జరుగుతుందని, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు డా.కొయా కోటేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, రాజా, లింగస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు హామీలను ప్రజలు విశ్వసిస్తూన్నారు

**ఆదం సంతోష్ కుమార్**



స్థానికులకు 6 గ్యారెంటీలను తెలుపుతున్న అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

మెట్టుగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు హామిలను ప్రజలు విన్వసిన్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెట్టుగూడ డివిజన్‌లో అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ నాయకులు, కార్యకర్తలరతో కలిసి విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలిసి తమకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. దూద్‌బావి, పిట్టల బస్తీ, చింతబావి తధితర ప్రాంతాల్లో వారు పాద యాత్ర నిర్వహిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆదం సంతోష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, శిల్పాచారి, కొండల్ వెంకటేశ్వర్ రావు, అనిల్, జయరాజ్, గంటి కృష్ణ, షకిల్ ఖాన్, వహీద్, బెన్న, సతీష్, సందీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తూ యువకుడు దుర్మరణం

సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త: స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరై అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న ఓ డిగ్రీ విద్యార్థి అదుపు తప్పి రోడ్డుపై పడి గాయాల పాలై దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం, గైరాన్ తండాకు చెందిన శివరాం కుమారుడైన డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న వద్యావత్ ప్రశాంత్ సోమవారం రాత్రి తన స్నేహితుడు సాత్విక్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అనుపమనగర్‌కు వెళ్లాడు. అయితే అర్ధరాత్రి దాటిన తర్వాత 2.30 గంటల సమయంలో ఇంటికి పల్సర్ బైక్‌పై వెళ్తూ శ్రీరమణ కాలనీ రోడ్డు వద్ద అదుపు తప్పి పడ్డాడు. దీంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీల ఆత్మగౌరవ సభకు భారీగా తరలివెళ్లిన బిజెపి నేతలు

మెహిదీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త : నగరంలోని ఎల్బీస్టేడియంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతుండడంతో మంగళవారం కార్వాన్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సభకు వెల్తున్న వాహనాన్ని గుడిమల్కాపూర్ డివిజన్ నాయకులు దేవర వంశీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దేవర వంశీ మాట్లాడుతూ..తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. తరలివెళ్లిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు గంగాదర్, సందేష్, విజయానంద్, శంకర్, లక్ష్మణ్, కులసంఘాల ప్రతినిధులు, మహిళలు ఉన్నారు.

## రాజేంద్రనగర్ ఎంఐఎం అభ్యర్థిగా బెల్లి రవి యాదవ్



మైలార్‌దేవ్‌పల్లి, నవంబరు 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం విజయం సాధిస్తుందని ఎంఐఎం పార్టీ అభ్యర్థి బెల్లి రవి యాదవ్ అన్నారు.ఎంఐ ఎం పార్టీ అధ్యక్షులు,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ లంగర్‌హౌస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవి యాదవ్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో తప్పకుండ ఎంఐఎం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా ప్రకటంచినందుకు రవి యాదవ్ పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీకి ధన్యవాదాలు తెలియజేశారు. కాగా ఇంత వరకు ఎంఐఎం ఎనిమిది మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

## ప్రపంచ శాంతి పర్యావరణ పరిరక్షణ ప్రచారం

చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త: ప్రపంచ శాంతి పర్యావరణ పరిరక్షణ ప్రచారంలో భాగంగా విదేశీ యాత్రలను చేపడుతున్నట్లు చేనేతవర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కాదేవదాస్ వివరించారు. ఇందులో భాగంగా భూటాన్ దేశాన్ని మంగళవారం సందర్శించి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, యోగా గురు రాజయోగిలను సందర్శించారు. అతిపెద్ద బౌద్ధ విగ్రహాన్ని,పునాకా లోయలో పర్వతమార్గ తూర్పు హిమాలయ పర్వత శ్రేణులను, అద్భుతమైన విశాల మంచుతో కప్పబడిన పర్వతాలలో స్పష్టమైన దృశ్యం జీవితంలో మరుపురానిదని అన్నారు. ఆదేశంలో ఫారో లోని టైగర్ నెస్ట్ హైకింగ్ దట్టమైన అడవి, ఎత్తైన కొండపైన భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రతిష్టించి జాతీయ గీతాన్ని ఆలపించినట్లు వివరించారు.

## అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడిస్తా



అంబర్‌పేటలో పాదయాత్ర నిర్వహిస్తున్న రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తానని అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.సి.రోహిన్‌రెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం ఆయన అంబర్‌పేట డివిజన్‌లోని జ్యోతి రావ్‌పూలే విగ్రహం, ఓల్డ్ పటేల్‌నగర్, హిమాయత్‌నగర్, నరేంద్రనగర్, పటేల్‌నగర్ చౌరస్తాల్లో పాదయాత్ర చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటిలను ఆయన అందరికి వివరించారు. అంతేకాకుండా గడప, గడపకు తిరిగి హస్తం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళలు, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు**



బీజేపీ ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ నేతలు

ధర్నాచౌక్, నవంబర్ 7,ప్రభాతవార్త: బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు తెలిపారు. మంగళవారం బీజేపీ ఎన్నికల వాహనాలకు బీజేవైఎం నగర మాజీ అధ్యక్షులు ఏ.వినయ్‌కుమార్ పూజలు నిర్వహించగా, అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూసరాజు మాట్లాడుతూ ముషీరాబాద్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తప్పకుండా ఈసారి ముషీరాబాద్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి, పార్థసారధి, కలకోట అరుణ్‌కుమార్, వేణుమాధవ్, రామ్‌రెడ్డి, బుర్ర రాజ్‌కుమార్, శక్తిసింగ్ పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన ఘనత ముఠాగోపాల్‌దే

చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ రాష్ట్రనాయకుడు ముఠాజైసింహా అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ నేత, ప్రముఖ విద్యావేత్త గోకానవీన్‌కు అభినందన సత్కార సభ జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, సీనియర్ నేతలు ముదిగొండమురళీ, ఎర్రం శేఖర్, వల్లాల శ్యామ్, శివశంకర్, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ముఠాగోపాల్‌కే దక్కుతుందన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్



ఫిల్మ్‌నగర్, నవంబర్ 7, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లోని గౌతమ్ నగర్, భగత్‌సింగ్‌కాలనీ, దుర్గభవాని నగర్ ఫేస్1, ఫేస్ 2, దీన్‌దయాల్ నగర్ బస్తీలలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం ఇంటింటి ప్రచారంలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్, సీనియర్ నాయకులు మామిడి నర్సింగ్‌రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మేనిఫెస్టోని వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు మారమ్మ, వెంకటస్వామి, ఎల్లయ్య, శ్రీనివాస్, నగేష్, సాగర్, భాగ్య, నవీన్, శెట్టి, రాజు, హరీష్‌సాగర్ పాల్గొన్నారు.



ఏఐసిసి ఇంచార్జి రోహిత్ చౌదరి నుంచి బిఫాం అందుకుంటున్న రాజేంద్రనగర్ అసెంబ్లీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్

## బీఆర్ఎస్ ప్రచారానికి తరలి వచ్చిన నాయకులు ప్రజలు



తార్నాకలో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి పద్మారావు గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, నవంబర్ 7 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని నిధుల కొరతలేకుండా వివిధ ప్రాజెక్టులను చేపట్టామని సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పోరేటర్లు రాసూరి సునిత, సామల హేమ,కంది శైలజ, నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించి కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. చింతల్ బస్తీ, నాగార్జుననగర్, కీమ్తికాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పొందు పరిచిన వివిధ అంశాలకు ప్రజల నుంచి సానుకూల లభిస్తుందన్నారు. తనను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, నాయకులు రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, కిషోర్ గౌడ్, ఆలకుంట హరి,గుండెల్లి మధుకర్, వార్డు మెంబర్ యాదగిరి, జింకల మల్లేష్, లల్లా ముదిరాజ్, పెద్దన్న రాజేష్ గౌడ్, శివ, స్మిత కోటేష్ గౌడ్, స్టాలిన్, రాజేష్ వైశ్నావ్, వేణుగోపాల్ రెడ్డి,వంజరి వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన చిట్టెడి నర్సింహారెడ్డి, మురళీకృష్ణ



బర్కత్‌పురలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్‌కు రాజీనామా ప్రకటిస్తున్న ఆపార్టీ సీనియర్ నేతలు చిట్టెడి నర్సింహారెడ్డి, కె.మురళీకృష్ణ

హైదరాబాద్ నవంబరు 7 ప్రభాతవార్త : బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి చిట్టెడి నర్సింహారెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మంగళవారం బర్కత్‌పురలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.మురళీకృష్ణతో కలిసి ఆయన మీడియా మాట్లాడారు. తెలంగాణ తెచ్చిన సోనియాగాంధీని దూషిస్తున్నారు. ఉద్యమకారులను విస్మరించారని ఆయన సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సిఎం కెసిఆర్ పూర్తిగా విస్మరించారని చిట్టెడి నర్సింహారెడ్డి అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలను పూర్తిగా విస్మరించిన కెసిఆర్ పూర్తిగా కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తొలి విడత, మలి విడత తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించా. మాజీ మంత్రి దివంగత నాయిని నర్సింహారెడ్డితో కలిసి జైలుకు పోయిన చరిత్ర తనకు ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.మురళీకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టీ బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సోనియాగాంధీ ద్వారానే సామాజిక న్యాయం లభిస్తుందన్న పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆర్.నర్సింగ్‌రావు, మహ్మద్ ఖాజా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్**



రామ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ముషీరాబాద్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రామ్‌నగర్ డివిజన్‌లో ఫరాహ్ మార్కెట్, దయారా మార్కెట్, బంధన్ ఫంక్షన్ హాల్, సుదర్శన్ హాస్పిటల్ గల్లీ, పవిత్రనగర్, ఉదయనగర్, జెమినీ కాలనీ తదితర ప్రాంతాల మీదుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజియాదవ్, రామ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోహెర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని తెలంగాణ ఇచ్చింది, రెండు రాష్ట్రాల నష్టవస్తుందని తెలిసినా కూడా ధైర్యంగా తెలంగాణను ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తెస్తే రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో కుటుంబ పాలనలో లక్షల కోట్లు కూడబెట్టుకుని దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## విస్తృత తనిఖీల్లో రూ. 50లక్షలు సీజ్



వివరాలు వెల్లడిస్తున్న దుండిగల్ సీఐ రామకృష్ణ

దుండిగల్, నవంబర్ 7, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడం, ఎన్నికల సమయం దగ్గర పడడంతో దుండిగల్ పోలీసులు బాలానగర్ ఎస్ఓటి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మంగళవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద కారు (టిఎస్ 08 ఎఫ్ఎస్ 2003)లో తరలిస్తున్న రూ. 50లక్షలను దుండిగల్ పోలీసుల పట్టుకున్నారు. కూకట్‌పల్లి నుండి బోరంపేట్ వైపు వస్తున్న కారును ఆపి తనిఖీలు చేసి అందులోని 50లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో సదరు వ్యక్తులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు, సరైన పత్రాలు లేకపోవడంతో 50లక్షల నగదును అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కమిటీ ముందు డబ్బులను అప్పగిస్తామని దుండిగల్ పోలీసులు తెలిపారు. డబ్బులు తరలించిన వ్యక్తులు సరైన ధ్రువపత్రాలను చూపిస్తే నగదును అధికారలు పరిశీలించి అనంతరం తిరిగి అప్పగిస్తామని పోలీసుల తెలిపారు.

## ఇంటినుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యం

తార్నాక, నవంబర్ 7 ప్రభాతవార్త: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై.మల్లేష్ సాల్వేరు కథనం ప్రకారం. మాణికేశ్వరీనగర్ బస్తీకి చెందిన ఓంప్రకాష్ (70) తన కుమారుడితో కలిసి ఉంటున్నాడు. ఇదిలా ఉండగా ఓంప్రకాష్ ఏదో పనినిమిత్తం బయటకు వెళ్లుతున్నానని చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి మూడు రోజులు గడిచినా ఇంటికి రాకపోవడంతో కుటుంభ సభ్యులు ఆందోళన చెంది ఓ.యూ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం దొరల పాలనను వ్యతిరేకం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్**



ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త : మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న దొరల పాలనను కూకట్‌పల్లి ప్రజానీకం నమ్మదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ శ్రీశ్రీ స్పటిక లిగేశ్వరస్వామి సహిత శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు జరిపి రాజీవ్‌గాంధీ కాలనీ, వినాయకనగర్, సాయినగర్, కళ్యాణ్‌నగర్, చేరబండ రాజు కాలనీ, దాసరిబస్తీ, కుమ్మరి బస్తీ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను రెండు పడకల ఇల్లు ఎవరికి ఇచ్చారనీ, ఎంతమందికి ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. పెన్షన్ రాక ఎంతో మంది అల్లాడిపోతున్నారని పేదలకు పెద్దకొడుకువు అన్నావు కదా మరి ప్రజలంతా కెసిఆర్‌ను పెద్ద దొంగ అని అంటున్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మధు, యూత్ ప్రెసిడెంట్ భరత్, మహిళా అధ్యక్షురాలు రేణుక, నాయకులు, పుష్పరెడ్డి, అనిల్ కుమార్, మహేందర్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమ ఎజెండాతోనే రాజకీయ పార్టీలు ముందుకు రావాలి

సికింద్రాబాద్, నవంబర్ 7 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో పేద ప్రజల వద్దకు వస్తున్న ఆయా రాజకీయ పార్టీలు వారి సంక్షేమం ఎజెండాతోనే ముందుకు రావాలని దళిత సంఘర్షణ సమితి (డీఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం వద్ద డీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరుడు కృష్ణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు నిరుపేదలకు ఎవరికి అందలేదని తెలిపారు. ఓట్లకోసం ప్రజల వద్దకు వచ్చే పార్టీలు ప్రజల సంక్షేమం ఎజెండాతోనే రావాలని కోరారు. ఈ కార్యాక్రమంలో ఎర్రగుండ్ల వెంకటేశ్వర్లు, కొండస్వామి, శశిరేఖ, జన్ని, రాజ్‌కుమార్, శ్యామల, మోహన్, సోను, గంగాదేవి, రమేష్, సురేందర్, నాగేష్, పద్మారావు, వేణు, వెంకటేశ్వర్లు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించాలి



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

జీడిమెట్ల, నవంబర్ 7, ప్రభాతవార్త : 130 సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీ లాస్ట్‌బస్ స్టాప్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు గణేష్ (గని) ప్రశాంతరెడ్డితో పాటు దాదాపు 500మంది ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానందల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్ళ కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేసే నక్కజిత్తుల వ్యవహారాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం తాపత్రయపడే బిఆర్ఎస్ అధినేత సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. గణేష్, ప్రశాంత్‌రెడ్డి, సాయి,నాని, శ్రీకాంత్‌రెడ్డి, అవినాష్‌లతో పాటు 500మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జి.సురేష్‌రెడ్డి, మన్నె రాజు, పోలె శ్రీకాంత్, బొప్ప రంగారావు, కోల రవీందర్‌ముదిరాజ్, ఎంఎస్‌వాసు, వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ఆసుపత్రి ఉద్దేశ్యం



గర్భిణీ మహిళలకు అపర్ణ మామ్స్ కిట్టు పంపిణీ చేస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ దంపతులు

నిజాంపేట్, నవంబర్ 7, ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, బాచుపల్లిలోని మమత అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎంఏఎంఎస్) మమత వైద్యశాల యాజమాన్యం మూడు నెలలలోపు చిన్నారులకు మామ్స్ మెటర్నిటీ కిట్‌లను పంపిణీ చేశారు. మమత వైద్యశాల డైరెక్టర్ పువ్వాడ అపర్ణరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ డా.పువ్వాడ నయన్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వైద్యశాలలో పురుడుపోసుకున్న ప్రతి చిన్నారితో పాటు మాతృమూర్తికి ఈ కిట్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎల్లప్పుడు కొనసాగుతుందన్నారు. రూ. 3వేల పై చిలుకు విలువ చేసే ఈ కిట్ మాతృమూర్తులు, చిన్నారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇస్తున్న కెసిఆర్‌కిట్ మాదిరిగానే మామ్స్ మెటర్నిటీ కిట్ ఉంటుందన్నారు.

**జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు అందిస్తాం..** మమత వైద్యకళాశాలలో స్థానిక జర్నలిస్టులతో పాటు రాష్ట్రస్థాయి జర్నలిస్టులకు ఉచితంగా వైద్యసేవలు అందజేస్తామన్నారు. ఇందుకోసం త్వరలోనే హెల్త్‌కార్డులు అందజేస్తామన్నారు. ఇందులో జర్నలిస్టుల కుటుంబాలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటు మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు.

## ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాం

**ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్**



ప్రచారంలో పాల్గొన్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, నవంబర్ 7, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ మంగళవారం బోరబండ డివిజన్‌లో రాజ్‌నగర్, వినాయక్‌నగర్‌లో పాదయాత్ర, ప్రచార రథంపై ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పనితీరు, డివిజన్‌లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేస్తూ మాగంటి గోపినాథ్ బోరబండ ప్రజలకు వివరించారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతున్నానని, వారి సమస్యలు అన్నీ తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించానన్నారు. అభివృద్ధికి మెచ్చిన డివిజన్‌లో ప్రజలు హారతలు ఇచ్చి స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుఉల కృష్ణమోహన్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విభేదాలను, అసంతృప్తులను వీడి బిజెపి అభ్యర్థిని గెలిపించుకోవాలి

**కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ఎస్ఆర్.విశ్వనాథ్**

చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి పూస రాజు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా ఉంటూ పనిచేయాలని నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్, కర్ణాటక ఎమ్మెల్యే ఎస్ఆర్.విశ్వనాథ్ సూచించారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గాంధీనగర్ డివిజన్ బిజెపి శాసనసభ ఎన్నికల విస్తృత స్థాయి కార్యవర్గసమావేశం డివిజన్ పార్టీ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి పూస రాజు, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్.విశ్వనాథ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన సూచనల ప్రకారం ప్రతి ఒక్కరు తమలోని విభేధాలను, అసంతృప్తులను వీడి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేయాలని సూచించారు.



కాటేదాన్‌లోని అమ్మా గార్డెన్‌లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను ఆర్.సూర్య కుమార్ గౌడ్,ఎం.సందీప్ గౌడ్,సాయి గౌడ్‌లు సన్మానం చేస్తున్న దృశ్యం

## కేసులు సత్వరమే పూర్తి చేయాలి

సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: న్యాయస్థానాలు బాధితుల కేసుల విషయంలో జాప్యం చేయరాదని, జాప్యం జరిగితే బాధితులు ఎంతో నష్టపోతున్నారని మానవ హక్కుల కార్యకర్త జి.స్వర్ణగౌడ్ విజ్ఞప్తి చేశారు. తన మెడికల్ నెగ్లిజెన్సీ కేసు విషయంలో ఖైరతాబాద్ కన్జ్యూమర్ కోర్టులో మాట్లాడినందుకు పెనాల్టీగా తమ కేసును న్యాయమూరి ఒక నెల రోజులపాటు పొడిగించడం జరిగిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఈ కేసు వాయిదాలతో కొనసాగుతున్నదని, తన ఒక్కకేసు మాత్రమే కాకుండా ఇలాంటి కేసులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఎంతో మంది బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కేసులు పదే పదే వాయిదా పడటంపై తాము రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, హైకోర్టు, గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు.

## కార్వాన్‌లో ఇంటింటి ప్రచారంలో కౌసర్ మోహియుద్దీన్



మెహిదీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగల్‌నగర్, కాదర్‌భాగ్ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ పతంగి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ..కార్వాన్ నియోజకవర్గానికి అత్యధికంగా నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత మజ్లిస్ పార్టీకి దక్కుతుందన్నారు. బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడూ తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడంతో పాటు భవిష్యత్తు తరాలకు కావాల్సిన అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నేతలకు ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకు ఒస్తారని ఎద్దేవ చేశారు. ఆయన వెంట గోల్కొండ, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్‌ల కార్పొరేటర్లు మహ్మద్ బద్రుదుద్దీన్, వజీ ఉజ్జమా సిద్దిఖీ, మహ్మద్ నసీరుద్దీన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే కెపి వివేకానంద



యువకులతో మాట్లాడుతున్న వివేకానంద

పేట్‌బషీరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త : పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్‌కు చెందిన 20మంది యువకులు బిఆర్ఎస్ నాయకులు గణేష్, నాగేష్, బాల మల్లేష్, బీరప్పల ఆధ్వర యంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. రానున్న రోజుల్లో ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని నియోజకవర్గాన్ని మరిం త వేగవంతంగా అభివృద్ధి చేసుకుందమన్నారు. అజయ్‌కుమార్, టిల్లు, ప్రేమ్, దయాకర్, సాయి, సాయిగౌడ్‌లు పార్టీలో చేరారు.

## నామినేషన్ దాఖలు చేసిన బహదూర్‌పుర కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ కుమార్



బహదూర్‌పుర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్,నవంబరు 7 ప్రభాతవార్త : బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు.నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ధశరధ్ సింగ్ ఠాకూర్‌కు నామి నేషన్ పత్రాలను రాజేష్ కుమార్ అందజేశారు.కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్,కాంగ్రెస్ నాయకులు కాశ మోని శ్యామ్‌రావు ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌ను బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య



4వ వార్డు వెస్ట్ మారేడ్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య,చిత్రంలో గజ్జెల నాగేశ్, నళిని కిరణ్

కంటోన్మెంట్, నవంబర్ 7 ప్రభాత వార్త: కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను సకాలంలో అందించడంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, అందు వల్ల కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, ఎన్నికల అడిషనల్ ఇన్‌ఛార్జి గజ్జెల నాగేశ్‌లు తెలిపారు. మంగళవారం 4వ వార్డులోని వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాజ లింగం గార్డెన్,శ్రీరంగ గార్డెన్, శ్రీరంగ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అభ్యర్థి లాస్యకు అపూర్వ స్పందన లభించింది. నీ విజయానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతామని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను గెలిపిసస్తే పెండింగ్ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, దివంగత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీతా, బిఆర్ఎస్ నాయకులు గంగారామ్, బబ్లూ,బత్తుల నారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని గద్దెదించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి**

జీడిమెట్ల, నవంబర్ 7, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో రోడ్ల గుంతలమయం అవ్వడంతో గతంలో బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ దగ్గరలో తండ్రీ కూతురు బస్ కింద పడిన ఘటన, బాచుపల్లి ఇందిరమ్మ కాలనీలో నీళ్ళ సమస్య, స్కూల్ పిల్లలు స్కూల్‌కి వెళ్ళాలి అంటే రోడ్లపైన సాహసం చేయాల్సిన దుస్థితి, దేవేందర్‌నగర్ నాగర్‌పేట్, బషీరాబాద్‌లలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైయ్యాయని, అనంతరం కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన విషయాన్ని తెలుసుకుని ఆయనను పార్టీలోకి ఆహ్వానించడానికి శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి వెళ్ళారు. నేడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కొలన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

**మహిళలు, యువకులు, కార్మికులను ఏకం చేస్తున్న నేతలు.. అనూహ్య స్పందన వస్తుందంటున్న నాయకులు**



వట్టినాగులపల్లిలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్

నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. ప్రత్యర్థుల ఊహకు అందనంత వేగంగా తన ప్రణాళికలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులను పెద్ద ఎత్తున పార్టీలో చేర్చుకుంటూనే.. మహిళలు, యువకులు, కార్మికులను ఏకం చేస్తూ వారితో రహస్య బేటీలు పూర్తి చేస్తున్నారు. మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, వట్టినాగులపల్లి, ఖానాపూర్, కిస్మత్‌పూర్, బుద్వేల్, రాజేంద్రనగర్, కాటేదాన్, శంషాబాద్ తదితర ప్రాంతాలలో అలుపెరుగకుండా ప్రచారం చేస్తూ కార్యకర్తలలో నయా జోష్ తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. మొదట్లో కొంత క్యాడర్ కొంత తడబడ్డా కస్తూరి కలిసిన తరువాత అంతా ఏకతాటిపైకి వచ్చి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వరుసగా పదేళ్ల అధికారం అప్పగించినా అభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేయడం చేతగాక చెతికిల పడ్డాయని ఆరోపించారు. రాష్ట్రంను కేసీఆర్, దేశంను నరేంద్ర మోడీలు అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. వీరి నిర్వాకం వలన దేశం మరో 20.ఏళ్ల వెనుబడి పోయిందని పేర్కొన్నారు. అనుక్షణం అణగారిన వర్గాల కోసం, కార్మిక, కర్షకుల కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీకి అధికారంను అప్పగిస్తే వేగంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాజేంద్రనగర్‌లో ప్రజలంతా ఏకమై హస్తం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీని ఇవ్వాలని కస్తూరి నరేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు శిశుపాల్‌సింగ్, ధర్మపురి, గణేష్‌సింగ్, ప్రదీప్, పాపాల్‌సింగ్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ గడ్డ.. ప్రకాశ్‌గౌడ్ అడ్డా..

**సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్**



బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ వట్టినాగులపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆ పార్టీ నేతలు

నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ గడ్డ ప్రకాశ్‌గౌడ్ అడ్డా అని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఇక్కడ గుబాళించేది బిఆర్ఎస్ పార్టీయేనని సీనియర్ బిఆర్ఎస్ నేత గొల్ల నాగేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని వట్టినాగులపల్లిలో చైర్ పర్సన్ రేఖ యాదగిరితో కలిసి నాగేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ప్రకాశ్‌గౌడ్‌నే ఇక్కడి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటున్నారని, ఇప్పుడు కూడా ఆయననే భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపిస్తామని స్పష్టం చేశారు. ప్రకాశ్‌గౌడ్ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కుగ్రామాలుగా ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి అభివృద్ధి చేశారని తెలిపారు. పని చేసే వారికి అధికార పగ్గాలు అప్పగిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పదవుల కోసం పాకులాడే వారికి అధికారం ఇస్తే అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. ప్రణాలికబద్ధంగా జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా ఉండాలని తెలిపారు. ఇన్నాళ్లు ఇళ్లకు, సొంత వ్యాపారాలకు పరిమితమైన ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఓట్లు కావాలంటూ ప్రజల వద్దకు వస్తే ఎలా నమ్ముతారని, ఓటుతో పోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ కర్నాటక రాష్ట్రంలో ఐదు హామీలు నీరుగారి పోయాయని, ప్రజలు కరెంటు లేక అంధకారంలో మగ్గుతున్నారని తెలిపారు. 24.గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే మేలు జరుగుతుందా? 3.గంటల కరెంటు రైతులకు సరిపోతుందని, రైతుబంధు దుబారా అని ప్రకటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మేలు జరుగుతుందా? ప్రజలు నిర్ణయించుకొని ఓటును వేయాలని నాగేష్ యాదవ్, రేఖ యాదగిరిలు ప్రజలు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సంతోష్, బసంత్, శ్రీపాల్, తిరుపతయ్య, కొండల్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

## అపురూపకాలనీ నుండి బిజెపిలోకి భారీ చేరికలు



జీడిమెట్ల, నవంబర్ 7, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ 130 డివిజన్, అపురూపకాలనీకి చెందిన యువ నాయకుడు దిలీప్ సుమారు 200మందితో కలిసి మంగళవారం అపురూప కాలనీలో ఏర్పాటు చేసిన సభలో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యమని భావించి పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమంలో ప్రగతి పథంలో నడుస్తుందని, దేశ ప్రగతిలో భాగస్వామ్యం అయ్యేందుకే యువత బిజెపిలో చేరుతున్నారని కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు.

## కంటోన్మెంట్‌లో మూడు నామినేషన్లు దాఖలు : మధుకర్ నాయక్

కంటోన్మెంట్,నవంబర్ 7 ప్రభాతవార్త: కింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ రిజర్వుడ్ నియోజకవర్గంలో మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ తెలిపారు.రెబల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నాతి రాగ మంజూల, కాంగ్రెస్ అభ్యర్థి జీవి.వెన్నెల తరుపున సుచరిత, స్వతంత్ర అభ్యర్థిగా గజ్వెల్ భరత్ కార్తీక్‌లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్.ఓ.మధుకర్ నాయక్ తెలిపారు.



కంటోన్మెంట్ 6వవార్డులో ఎన్నికల ప్రచారం జరుపుతున్న లాస్యనందిత


CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

**LOST**

★ "నేను సౌరవ్ బోస్, S/o. ప్రబీర్ కుమార్ బోస్, నా పాస్ పోర్ట్ 14/09/2023 తేదీన పోగొట్టుకున్నాను. పాస్ పోర్ట్ నెంబర్ P8315241. దొరికితే దయచేసి సంప్రదించండి: 9705513900" (Ro.No.4685)

**CHANGE OF NAME**

★ I, Shaik Mohammed Baji Galeb F/o Shaik Mohammed Shammi Munnisa, do hereby solemnly affirm and state as follows: My daughter's name was mentioned as Shaik Mohammed Shammi Munnisa in the Old Passport bearing No. N0885433 and now i want to change her name as **Shaik Mohammed Asma Fatima** for all my future purposes. (Ro.No.34681)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE XIV ADDL CHIEF JUDGE, CITY CIVILC OURT AT: HYDERABAD**
**O.S.NO: 505/2023**

BETWEEN
**1) Sri. Ratan Chand Potluri**
**2) Mr. Ravi Chand Potluri** ...Plaintiffs
AND
**1) The Greater Hyderabad Municipal Corporation**
Rep by its Commissioner
Lower tank bund, Hyderabad
**2) The Tahsildar,**
Ranasthalam Mandal,
Srikakulam dist, Andhra Pradesh
**3) All concerned** ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed the above said OS to declare them as legal heirs of the Deceased Sri. Prem Chand Potluri and Smt. Tanya who are died on 18.04.2019 and 15.09.2020 respectively and if anybody has got any objection for the same, they may file their objections on 13.12.2023 before the above mentioned Hon'ble Court at 10.30 AM and if no objection is received on that day, then the Hon'ble Court will decide / adjudicate the matter on merits.

// By Order of the Hon'ble Court //
**M/s. V.S.R.M.V.PRASAD SANAKA**
**Pesara Narsi Reddy**
**Muddam Vishal Reddy**
**Advocates**
FLAT NO.206, Anuradha Apartments,
H.NO.8-3-982/5, Srinagar Colony
Yellareddyguda, Hyderabad-73.
**Phone: 9951097468**
**(COUNSEL FOR THE PLAINTIFFS)**

**IN THE COURT OF THE HONBLE XIJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COUT AT SECUNDERABAD**
**O.S. NO. 840 OF 2023**

BETWEEN:
**1. Koranki Jayalaxmi & Others** ...Plaintiffs No. 1 to 4
AND
**1. The Thasildar,** Musheerabad Mandal, Secunderabad
**2. To All concerned** ...Defendants No. 1&2

To,
**All concerned**
Please take notice that the Plaintiff's herein filed the above suit for declaration seeking to declare them as legal heirs of late Koranki Gopala Krishna. If any person or persons having any objection for the same they shall appear before this Hon'ble court in **O.S. NO.840/2023 at 10.30. A.M, on 22/11/2023** when the matter is taken up either in person or through a duly instructed Advocate and file their objections if any as otherwise the matter will proceeded and adjudicated as per law

// BY ORDER OF JUDGE//
**M.S CHANDRESH**
**K.V. AJITH KUMAR**
**(Advocate's)**
310, 3rd floor R.R. Towers
Chirag Ali lane, Abids,
Hyderabad 500001

**IN THE COURT OF THE HON'BLE FIRST JUNIOR CIVIL JUDGE: AT SECUNDERABAD**
**IN**
**O S NO 945 OF 2021**

**Between:-**
**Bank of India,**
**Vasavinagar Branch,**
**Secunderabad – 500015** ...PLAINTIFF
**AND**
**1. M/s.Mahesh Designer's,**
**Proprietor Mr.P.Mallikarjun,**
**H No. 11-9-129/4/1, G-4,Shilpi Apartments, Shivaji Statue, Sainagar,Chaitanyapuri, Dilshukanagar, Hyderabad-500035**
**2. Mr.P.Mallikarjun,**
**R/o G-4,Shilpi Apartments, Shivaji Statue, Sainagar, Chaitanyapuri, Dilshukanagar, Hyderabad-500035**

Please take notice that the above suit is filed for recovery of money towards loan advanced. The summons sent to your address were returned unserved. You are hereby called upon to appear in the court either personally or through Advocate on **08.12.2023** at 10.30 a.m and file your objections if any. In default the matter will be decided ex-parte according to Law.

**By order of court**
**K.Indira-Advocate**
**Cell.No.9492630859**

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD**
**O.S.NO.945 OF 2023**

BETWEEN:
Smt.Usha Karan Arora & Others ...**Plaintiffs**
AND
The Tahsildar & Others ...**Defendants**

**NOTICE**

To
All Concerned
Please take Notice that Smt.Usha Karan Arora, W/o. Late Karan Arora, R/o. West Marredpally, Secunderabad, & Others have filed OS No.945/2023 before the Hon'ble XI Junior Civil Judge, City Civl Court, Secunderabad, seeking declaration as to Legal Heirs. That the above suit stands posted on **04-12-2023** for your appearance. You are called upon to appear before the Hon'ble Court. If you fail to appear either in person or through your pleader, the above suit will be decided on merits.

**(By Order of the Hon'ble Court)**
**Sd/- C.M.R.VELU**
Advocate
Flat No.#102,
Shyam Chabra Vihar,
S.D.Road, Secunderabad-03

# ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది : సుధీర్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు



చిత్తలూరి వెంకటేశ్వర్లుకు బిఆర్ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, నవంబర్ 7 ప్రభాతవార్త:** హస్తినపురండివిజన్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానం నెరవేర్చామని, అభివృద్ధి విషయంలో ఎల్.బి.నగర్ ముందంజలో ఉందని, వచ్చే ఎన్నికల్లో ఎల్.బి.నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురుతుందని, డివిజన్లలో పలు కమిటీ పదవులు ఉన్న ప్రతిఒక్కరు మన నియోజకవర్గ పరిధిలోని జరిగే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రి కేటీఆర్ సహకారంతో వేల కోట్ల రూపాయలతో స్కై,ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు, అత్యధిక పార్కులు, స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేసామన్నారు. పండ్ల మార్కెట్ ప్రాంతంలో టీమ్స్ హాస్పిటల్, 118 జీ.ఓ.ద్వారా 18 వేల కుటుంబాలకు లబ్ధి, చెరువుల సుందరీకరణలతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇంకా కొన్నిచోట్ల చిన్న,చిన్న సమస్యలున్నాయని వాటిని కూడా దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్‌నాయక్, నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, సత్యంచారి, శ్రీనివాస్‌యాదవ్, పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన చిత్తలూరి వెంకటేశ్వర్లు...**

**సైదాబాద్, ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్‌కు చెందిన టిడిపి మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి అంటే తమకు అభిమానం ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని పార్టీ నిర్ణయం తీసుకోవడంతో తాము బిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. చంద్రబాబు అరెస్టును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఖండిస్తూ ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. సుధీర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, నాయకులు గజ్జల మధుసూధన్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, మధుసాగర్, తిలక్‌రావు, రాకేష్, ఇంద్రాజీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల సంక్షేమమే లక్ష్యం : సబితారెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖమంత్రి పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యాలయంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు ధనలక్ష్మిరాజ్‌కుమార్, ఉయ్యాల నవీన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఆమె గులాబి కండువాలు వేసి ఆహ్వానించారు. అదే విధంగా జిల్లెలగూడ అంబేద్కర్‌నగర్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు చెందిన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఇంటి పార్టీ మాదిరిదనీ ప్రజల గుండె చప్పుడు తెలిసిన నాయకుడు సిఎం కెసిఆర్ అని వ్యాఖ్యానించారు. 3వసారి పార్టీని ఆశీర్వదించి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించే అవకాశమివ్వాలని ప్రజలను కోరారు. అధికారంలోకి వచ్చినవెంటనే మ్యానిఫెస్టోలోని అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం : కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



నోముల రవీందర్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న మధుయాష్కీ

**సైదాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** కేంద్ర టెలికాం బోర్డు మాజీ సభ్యుడు, టిడిపి నాయకులు నోముల రవీందర్‌గౌడ్ తన అనుచరులతో కలిసి ఎల్‌బినగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలనుంచి కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఎల్‌బినగర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో నాలుగు నామినేషన్లు దాఖలు

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు మంగళవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి తరఫున గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజకు అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాసులు చెన్నోజు, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఎర్గి హనుమంతు, స్వతంత్ర అభ్యర్థిగా కె.నాగదేవ తమ నామినేషన్లను దాతలు చేసినట్లు పంకజ పేర్కొన్నారు.

## ప్రజల్లో ఉంటా - ప్రజల కోసం పని చేస్తా : మైనంపల్లి హన్మంత్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు.

**నేరెడ్‌మెట్, నవంబర్ 7 ప్రభాతవార్త:** ప్రజల కోసం తాను ఎంతటి వారినైనా ఎదిరిస్తానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ మూడుగుళ్ళ ప్రాంతంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజల ఇంతకుముందే అభిమానించారని తెలిపారు. అదే విధంగా నేరెడ్‌మెట్ బొడ్రాయి వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మైనంపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలో 6 పథకాలను పేదలకు తప్పకుండా అందిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు బాలేష్, సుందర్, కుట్టి శ్రీను, సత్యనారాయణ, అశోక్, మోహన్, ఆకుల శ్రీనివాస్, పంజా శ్రీనివాస్‌లతో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఆశీర్వదించండి... ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తా : మంచిరెడ్డి



సదాశివ ఎన్‌క్లేవ్‌లో కాలనీవాసులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** అభివృద్ధి చేశాం... మరోసారి ఆశీర్వదించండి. రానున్న ఐదేళ్ల పాటు మీ సేవకుడిగా పనిచేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ సదాశివ హెవెన్స్‌లో కాలనీవాసులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, యువనాయకుడు కేటీఆర్ ఆశిస్సులతో నియోజకవర్గానికి ఐదేళ్లలో 2956 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను పూర్తిచేసినట్లు వివరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఫ్యాక్స్‌కాన్ పరిశ్రమను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు వివరించార. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీతో రైతులను ఆదుకోవడంతో పాటు ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్‌వంటి పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామని వివరించారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ప్రధానమైన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 6 కోట్ల రూపాయలను కేటాయించామని ప్రతిపక్ష పార్టీల ఇబ్బందుల కారణంగా పనులు కొంతమేర ఆలస్యమయ్యాయన్నారు. కోహెడ రోడ్డులో రెండు బ్రిడ్జీల నిర్మాణంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశామని, సదాశివహెవెన్స్‌లో మిగిలిన అభివృద్ధి పనులను సైతం పూర్తిచేసి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. పార్టీ మున్సిపాలిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరుకూరి రేణుకజగన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వద్దేపల్లి విజేందర్‌రెడ్డి, దిండుప్రవీణ్‌గౌడ్, గోసుకొండ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం అవినీతి రహిత పాలన అందిస్తాం : సామ



పాదయాత్రలో పాల్గొని ప్రసంగిస్తున్న సామ రంగారెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంకావాలని ఎల్‌బినగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. వనస్థలిపురం డివిజన్‌లోని గణేష్ దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని హిల్‌కాలనీ, కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేసి బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ పాలనలో అవినీతి ప్రజలు రాజ్యమేలుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎల్‌బినగర్‌లో సమస్యలతో శివారు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. తనకు ఒకసారి అవకాశమిస్తే అవినీతి రహిత ఎల్‌బినగర్‌గా తీర్చిదిద్ది, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానన్నారు. పాదయాత్రలో ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని ఒకసారి బీజేపీకి అవకాశమివ్వాలని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. డివిజన్ బీజేపీఅధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమల్ల విజయ కుమార్, కొంతం బుచ్చిరెడ్డి, నాయిని శ్రీకాంత్‌రెడ్డి, రవిశంకర్, క్రాంతిగౌడ్, మధుకర్‌గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో మార్పు బిజెపితోనే : అందెల



ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థి అందెల: పక్కన సిద్దాల దశరథ

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపితోనే మార్పు మొదలవుతుందని పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని దీన్‌దయాళ్‌నగర్‌తో పాటు వివిధ కాలనీల్లో ఆయన ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రచారం చేసిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆయన మద్దతుదారులు, అభిమానులు పూలవర్షం కురిపించారు. ప్రచారం సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. తనను గెలిపిస్తే పెరిగిన ఇంటి పన్నులను తగ్గిస్తామని అన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తి అభివృద్ధి పనులను పూర్తి చేయించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన స్పష్ట చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల నర్సింహ, కీసర గోవర్ధన్‌రెడ్డి, సిద్దాల దశరథ, సూల ప్రభాకర్, గాజుల మధు, కోదూరు సోమేశ్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా.... ఢిల్లీలో ఉండే నాయకుడు కావాలో... ప్రజలే నిర్ణయించుకోవాలి : ముద్దగోని



విలేకరులతో మాట్లాడుతున్న రామ్మోహన్‌గౌడ్

**ఎల్‌బినగర్ జోన్ ప్రతినిధి, నవంబరు 7 ప్రభాతవార్త:** ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా.. ఢిల్లీలో ఉండే నాయకుడు కావాలా అన్నది ప్రజలే నిర్ణయించుకోవాలని ఎల్‌బినగర్ బిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్‌బి నగర్ ప్రజలు తెలివైన వారని, గతంలో ఆర్.కృష్ణయ్యను గెలిపిస్తే నియోజకవర్గంలో అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రఇబ్బందులు పడ్డవిషయం ప్రజలకు తెలుసునన్నారు. ప్రజల మధ్య ఉండే సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి అంటూ మాయ మాటలతో వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సుధీర్‌రెడ్డి అభివృద్ధికి చిరునామాగా మారారని, సుధీర్‌రెడ్డిని గెలిపిస్తే ఎల్‌బినగర్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంటుందన్నారు. తమ మధ్య ఎలాంటివిభేదాలు లేవని, కలిసికట్టుగా పార్టీకోసం ముందుకు వెళ్తామని అన్నారు. తన భార్య లక్ష్మి ప్రసన్నకు టికెట్ ఇస్తామని పిలిపించుకుని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు తమను పిలిపించి రాబోయే నియోజవర్గం పునర్విభజనలో తన భార్యకు సీటు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంపై అవగాహన లేని వాళ్లు ఇక్కడ బిసి కార్డుతో పోటీ చేస్తున్నారని, అలా వచ్చి పోయే వారిని నమ్మవద్దని ఆయన కోరారు.

## మనస్థాపాన్ని వీడిన పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్‌కు గెలుపుకు కృషి చేస్తామని హామీ



మాట్లాడుతున్న పారిజాత నర్సింహారెడ్డి: పక్కన అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేస్తామని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. టిక్కెట్ దక్కక తీవ్ర నిరాశాలో ఉన్న ఆమెతో పాటు ఆమె భర్త చిగిరింత నర్సింహారెడ్డిలతో లక్ష్మారెడ్డి పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, అనుచరుల సమక్షంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మేయర్ దంపతులకు నచ్చజెప్పడంతో ఎట్టకేలకు వారు వెనక్కితగ్గి మద్దతు ప్రటించారు. అనంతరం పారిజాత మాట్లాడుతూ టిక్కెట్ తనకే వస్తుందనే పూర్తి విశ్వాసంతో ఉన్న సమయంలో అధిష్టానం లక్ష్మారెడ్డికి ప్రకటించి బిఫారం ఇవ్వడంతో బాధపడ్డానన్నారు. అయితే ఎఐసిసి దూతగా వచ్చిన తమిళనాడు కాంగ్రెస్ ఎంపితో పాటు ఎఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్, కెఎల్ఆర్ తమకు సముచితమైన పదవిఇస్తామనే హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ ఎన్నికల్లో కెఎల్ఆర్‌కు మద్దతుగా ఉండి పార్టీని గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు. అభ్యర్థి కెఎల్ఆర్ మాట్లాడుతూ స్వంత చెల్లెలుకంటే ఎక్కువగా భావించే పారిజాతకు సరైన గౌరవమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ఇబ్రహీంపట్నం అభివృద్ధి... మల్‌రెడ్డి

## అన్ని దారులు హస్తం గుర్తు వైపే అంటున్న నియోజకవర్గ ప్రజానీకం

## రంగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామంటున్న కాంగ్రెస్ శ్రేణులు

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపిస్తామని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ 11వ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గుండా భాగ్యమ్మధనరాజ్, మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు రావుల వీరేశం అతని అనుచరులు, కొంగర కలాన్ తండా నుండి దాదాపు 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ తండా నుండి దాదాపు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, రాయపోల్ గ్రామం నుండి 25 మంది, బోసుపల్లి వీరేశం ఆధ్వర్యంలో 15 మంది ఉద్యమకారులు, యాచారం మండలం కురుమిద్ద గ్రామం నుండి 100 మంది నాయకులు, ఆరుట్ల బుగ్గ తండా గ్రామాల నుండి 100మంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మల్‌రెడ్డి రంగారెడ్డి స్వాగతించారు. అదేవిధంగా సాయి సూర్య నగర్.. గంగిరెడ్డి కాలనీ.. శ్రీశ్రీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, మైనార్టీ నాయకులు జూల్ ఖాదర్.. సలీం బాయ్ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ కుటుంబాలు మల్‌రెడ్డి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తీర్మానం చేయడం జరిగింది.

**పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం : నిరంజన్‌రెడ్డి...**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మర్రి నిరంజన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రి నిరంజన్ మాట్లాడుతూ వ్యక్తుల కంటే వ్యవస్థ ముఖ్యమని, సీటు కోసం పోటీపడటం సాధారణమని, చివరకు పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. అనంతరం మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ పథకాల్లో తెలంగాణ సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని. అందుకే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించి చేయి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్.. మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు భూపతిగల్ల మహిపాల్.. చిలుక మధుసూదన్‌రెడ్డి, కొత్తకుర్మా శివకుమార్, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొత్త కుర్మా మంగమ్మ, యాచారం మండల అధ్యక్షులు మస్కు నరసింహ, మున్సిపల్ వైస్‌చైర్మన్ గుండ్లపల్లి హరితధనరాజ్‌గౌడ్, కౌన్సిలర్స్ మేతరి అనురాధ దర్శన్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, కోశిక ఐలయ్య, కాకుమాను సునీల్, రేవల్లి హరిత యాదగిరి, ఒలిగే ప్రభాకర్, బాయ్ ముత్క శ్రీనివాస్, శేఖర్‌యాదవ్, లక్ష్మారెడ్డి, రవినాయక్, వెంకటేష్, గోవింద్, రాము, షఫీతో పాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

## అవినీతి రహిత పాలన బీజేపీ ద్వారానే సాధ్యం : కళ్లెం నవజీవన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** అవినీతి రహిత పాలన బీజేపీ ద్వారానే సాధ్యమని కమలం గుర్తుకు ఓటువేసి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా అవినీతి మయంగా మారిందని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం దీనికి ఉదాహరణగా చెప్పారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు కూడబెట్టుకోవడానికే ప్రాజెక్టులను నిర్మిస్తున్నారని తెలిపారు. అలాంటి అవినీతి పాలనను అంతమొందించాలంటే బీఆర్ఎస్‌ను ఇంటికి పంపాలని, బీజేపీకి అధికారం కట్టబెడితే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**సైదాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు అఖిల్‌రెడ్డి ఎల్‌బినగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఎల్‌బినగర్‌లో బిజెపి విజయకేతనం ఎగురవేయనుందన్నారు. బిజెపిలో చేరిన వారిలో పవన్ ముదిరాజ్, సంతోష్, శివ యాదవ్, శివగౌడ్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దు : బండారి లక్ష్మారెడ్డి



వాకర్స్‌ను కలిసి ఓటు వేయాలని కోరుతున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్,బిజెపి అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసంచేసేందుకు ప్రయత్నిస్తున్నాయని బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల, రవీంద్రనగర్, వీరరాఘిరెడ్డి పార్కులో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు. నియోజవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రయ్నతం చేస్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్‌లో ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కె.సోమిరెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, బాబుయాదవ్, పి.రవీందర్‌రెడ్డి, పి.నాగేష్, కాలేరు నవీన్, ప్రభాకర్, బాలరాజుయాదవ్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. నాచారం కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలసి బాబానగర్, సావార్కర్‌నగర్, హనుమాన్‌నగర్, రామిరెడ్డినగర్, ఎరుకల బస్తీలో బిఎల్ఆర్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ అందించాలి : మర్రి రాజశేఖర్‌రెడ్డి



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**నేరెడ్‌మెట్, నవంబర్ 7 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ పరిధిలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింహరావ్‌ఆధ్వర్యంలో తిరుమలనగర్, సత్తిరెడ్డీ కాలనీ, సత్య రాఘవేంద్ర కాలనీ, జవహర్‌నగర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో విజయం అందించాలని రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్కిల్ ఇంచార్జీ జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్ మురుగేష్, డివిజన్ అధ్యక్షుడు నవీన్ యదవ్, నాగాకుమరి, విజయకుమారి, నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి డివిజన్ పరిధిలోని జి.కె కాలనీ, మాతృపురికాలనీ, బృందావన్‌కాలనీ తదితర కాలనీల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం చేసారు.

## బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త మనోహర్‌రెడ్డి నామినేషన్ దాఖలు



నామినేషన్ ర్యాలీ నిర్వహిస్తున్న బిఎస్‌పి అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన అట్టహాసంగా మంద మల్లమ్మ, బాలాపూర్ చౌరస్తా, మల్లాపూర్, పహాడీషరీఫ్, తుక్కుగూడల మీదుగా మహేశ్వరం తరలివెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు మహేష్ చారి, గుడ్ల శ్రీనివాస్, ఇందుమతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.